నవతెలంగాణ
నమ్మకమైన తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

- ఏఐసీసీ సభ్యులు రాథోడ్ ప్రకాష్

నవతెలంగాణ-బోథ్

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాథోడ్ ప్రకాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ గ్యారంటీ కార్డును ప్రజలకు అందించాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రోజువారి కార్యక్రమాలు రిపోర్టును ఏఐసీసీ వార్ రూమ్ నుంచి పరిశీలిస్తామని అన్నారు. అలాగే కష్టపడ్డ కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ నాయకులు ఆడే గజేందర్, డాక్టర్ నరేష్ జాదవ్, కొమురం కోటేశ్వర్, పసుల చంటి, కుర్మే మహేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులే యజమానులు

నవతెలంగాణ-ఇచ్చోడ

రైతు బిడ్డ ఉత్పత్తిదారుల కంపెనీకి రైతులే యజమానులని రైతు సంఘం నాయకులు తోరే సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు బిడ్డ ఉత్పత్తిదారుల కంపెనీ కార్యాలయంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ద్వారానే కంపెనీ ఏర్పాటు చేసుకొని, అన్ని రకాల ఎరువులు, విత్తనాలు, మందులు ఇతర వ్యవసాయ పనిముట్లను తక్కువ ధరతో రైతులు కొనుగోలు చేసుకోవచ్చాని తెలిపారు. వచ్చిన లాభాలను సభ్యత్వం పొందిన రైతులే తీసుకుంటారన్నారు. ఇందులో డీలర్లు, దళారులు ఉండారని అన్నారు. నేరుగా కంపెనీ వారితోనే సంబంధాలు ఉంటాయని, పత్తి, సోయాబీన్, కందులు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎక్కడ ఉంటే అక్కడ అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మెన్ తోరే సంజయ్, డైరక్టర్ బాలాజీ, సీఈఓ సునీల్, రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

పురుగులమందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-తలమడుగు

పెండ్లి సంబంధాలు రావడం లేదని మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని పల్లి(కే) గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన చింతలపల్లి ఉపేందర్ రెడ్డి(30)కి గత సంవత్సరం గుండె శస్త్ర చికిత్స జరిగింది. అప్పటి నుంచి పెండ్లి సంబంధాల కోసం చూస్తున్నారు. ఏ ఒక్క సంబంధం రాకపోవడంతో మనస్థాపానికి గురైన యువకుడు సోమవారం పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబీకులు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై ధనశ్రీ తెలిపారు.

సజావుగా సాగిన బీఈడీ కౌన్సెలింగ్



నవతెలంగాణ-ఉట్నూర్

ఐటీడీఏ ఆధ్వర్యంలో కేబీ ప్రాంగణంలోని బీఈడీ కళాశాలలో 2023-24 సంవత్సరానికి గాను మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్ సజావుగా సాగింది. ఐటీడీఏ డీడీ దిలీప్ పాల్గొని ప్రక్రియను పరిశీలించారు. గిరిజన అభ్యర్థులు నిజ ధృవీకరణ పత్రాలను పరిశీలించి, మెరిట్ ప్రకారం కళాశాలలో జాయినింగ్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ గిరిజన అభ్యర్థులకు మాత్రమే బీఈడీలో చదువుకునేందుకు ఎలాంటి ప్రవేశ పరీక్ష లేకుండా అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందన్నారు. గణితంలో 25, భౌతిక శాస్త్రంలో 10, జీవ శాస్త్రంలో 23, సాంఘీక శాస్త్రంలో 39, ఇంగ్లీష్‌లో 3 మొత్తం వంద సీట్లకు కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. భద్రాచలం, ఉట్నూర్‌లో ఏర్పాటు చేసి గిరిజన సంక్షేమ శాఖ పర్యవేక్షణలో గిరిజన బీఈడీ కళాశాలలను నడపడం జరుగుతుందన్నారు. గిరిజన విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటు ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మనోహర్, అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

20న జిల్లాలో మంద కృష్ణ మాదిగ రథయాత్ర



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎస్సీ వర్గీకరణే ప్రధాన ఎజెండాగా ఈనెల 20న జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో రథయాత్రను ప్రారంభించనున్నట్టు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక రణదివే నగర్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం 20 నుంచి ఆదిలాబాద్ టూ హైదరాబాద్ రథయాత్ర చేపడుతున్నారని అన్నారు. నవంబర్ నెలలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయడం కోసం మాదిగల విశ్వరూప రథయాత్ర జిల్లా కేంద్రం నుంచి ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాలు, మాదిగ ఉపకులాల ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గైక్వాడ్ సూర్యకాంత్, జిల్లా కార్యదర్శులు ఆరెపల్లి సురేష్, గడచంద్ మోహన్, నాయకులు ఆయూష్, పుల్లూరి రాజన్న, నడికుంట స్వామి పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టాలి



నవతెలంగాణ-ముథోల్

ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్‌బిడ్ తండా, చింతకుంట తండా, చింతకుంట గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక జగదాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారం ప్రారంభించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు లావణ్య రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ రాంరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాలీద్, స్థానిక సర్పంచులు దూమా నాయక్, రాజేందర్‌రెడ్డి, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ. 50 వేలకు మించి తీసుకెళ్తే ఆధారాలు చూపాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎన్నికల కోడ్ నేపథ్యంలో రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బు వెంట తీసుకెళ్లేప్పుడు సంబంధిత పత్రాలను చూపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖలు, బ్యాంకు అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ టీమ్స్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎంసీసీ పకడ్బందీగా అమలయ్యేలా నిరంతరం తనిఖీలు చేస్తున్నామన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా రూ. 50 వేలకు మించి నగదు ఉంటే డబ్బును సీజ్ చేయడం జరుగుతుందని, సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అభ్యర్థుల ఖాతా పరిశీలన ప్రతి బ్యాంకులో ఎన్నికల నిబంధనలకు సంబంధించిన ఫ్లెక్సీని ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి రూ. 40 లక్షల వరకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందని, వారి నూతన అకౌంట్ వెంటనే యాక్టివ్ అయ్యేలా బ్యాంకర్లు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అభ్యర్థులు రూ.లక్ష ఎక్కువ విత్ డ్రా చేసిన, ఇతరులు రూ.10 లక్షల కంటే ఎక్కువ డిపాజిట్, విత్ డ్రా చేసిన రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించాలన్నారు. ఖాతాలవారీగా లావాదేవీలను నిరంతరం పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త, శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మోహతో, లీడ్ బ్యాంకు మేనేజర్ ప్రసాద్, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఏఓ అరవింద్ కుమార్, బ్యాంకుల మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఉంటేనే సమస్యల పరిష్కారం



- ఎమ్మెల్యే జోగు రామన్న

నవతెలంగాణ-జైనథ్

బీఆర్ఎస్ పార్టీ ఉంటేనే సమస్యలు సత్వర పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల సందడి మొదలైన వేళ బీఆర్ఎస్ అభ్యర్థి జోగు రామన్న మరింత పట్టు బిగిస్తున్నారు. అందుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భోరజ్ మండలాన్ని ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమం వేదికగా మారింది. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జందాపూర్ ఎక్స్ రోడ్ నుండి భోరజ్ వరకు మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొని మండలంలోని భోరజ్ వద్ద ఏర్పాటు చేసిన సభకు చేరుకున్నారు. దారిపొడున జై తెలంగాణ, జై జోగురామన్న నినాదాలతో జాతీయ రహదారి మారుమోగింది. శ్రేణులను ఉత్సాహపరుస్తూ ప్రచార ఘట్టాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రజలని మభ్యపెట్టడానికేనని తెలిపారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని చూసి ఓటేయ్యాలని అభ్యర్థించారు. ఎన్నికల సమయంలో వచ్చి మాయమాటలు చెప్పే ఇతర పార్టీల నాయకులను నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ గోవర్ధన్, మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు లింగారెడ్డి, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అక్రమ రవాణకు అడ్డుకట్టవేయాలి : ఎస్పీ

- జిల్లాలో ఏడు చెక్ పోస్టులు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తూ చెక్‌పోస్టుల గుండా అక్రమంగా మద్యం, డబ్బు రవాణ కాకుండా అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోలీస్ హెడ్ క్వార్టర్‌లో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారిగా నమోదైన కేసులు, తీసుకుంటున్న చర్యలు, పురోగతిపై చర్చించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా ప్రతి ఒక్కరూ కృత నిశ్చయంతో, 24 గంటలు అప్రమత్తతతో విధులను నిర్వర్తించాలని సూచించారు. ఎన్నికలలో ప్రజలను ప్రభావితం చేయడానికి డబ్బు, మద్యం ఇతర సామాగ్రి జిల్లాలోనికి ప్రవేశించకుండా 10 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి వివిధ శాఖల సమన్వయంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అదేవిధంగా జిల్లా అంతటా బెల్టు షాపులను నిర్వహించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు పూర్తి చేసి కోర్టుల్లో చార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలని అన్నారు. మట్కా, గంజాయి, పేకాట లాంటి వాటిని ఉపేక్షించేది లేదని తెలిపారు. మారుమూల గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తూ గంజాయి అంతర పంటగా నిర్వహిస్తున్న వారిపై కేసులను నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకాలను లభించకుండా నివేదికలను సమర్పించాలని సూచించారు. ఎన్నికల సమయంలో మట్కా, బెల్ట్ షాప్ నిర్వహించే వారిని, రౌడీషీటర్స్‌ను బైండోవర్ చేసి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టడి చేయాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాన్ని సమీపదారులను పరిశీలించాలన్నారు. ఆగస్టు నెలలో ప్రతిభ కనబరిచిన 16 మంది పోలీసు అధికారులకు నగదు రివార్డులతో ప్రశంసించి అభినందనలు తెలిపారు. రానున్న లోక్ అదాలత్‌ను విజయవంతంగా, ఎక్కువ సంఖ్యలో రాజీమార్గాల ద్వారా కేసులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. అనంతరం ఆగస్టు నెలలో రాష్ట్ర వ్యాప్తంగా వర్టికల్స్‌లో జిల్లా ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వర్టికల్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను అవాంఛనీయ సంఘటన జరగకుండా ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసినందుకు ఆదిలాబాద్ డీఎస్పీ వి.ఉమేందర్, ఉట్నూర్ డీఎస్పీ సీహెచ్ నాగేందర్‌కు డీజీపీ కార్యాలయం నుంచి వచ్చిన ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, రిజర్వ్ సిబ్బంది, ఐటీ కోర్, ఎస్‌బీ, డీసీఆర్బీ సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని భావించి, ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లోకి వలస వస్తున్నారని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జెడ్పీ చైర్మెన్ కోవ లక్ష్మీ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీ పటిష్టత కోసం క్షేత్రస్థాయిలో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యోగేష్, వాగ్మారే సతీష్, కొడప జాకు, దిలీప్ పాల్గొన్నారు.

తాంసి : భీంపూర్ మండలంలోని ధనోర, అంతర్గాం గ్రామాల మాజీ సర్పంచులు శంకర్ యాదవ్, ప్రకాష్ యాదవ్‌తో పాటు గ్రామాలకు చెందిన బీజేపీకి చెందిన పలువురు మంగళవారం బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ యాదవ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డిభోజారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ వారు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ఆయా పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరేందుకు వస్తున్నారన్నారు. అనిల్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల పనిచేసి బోత్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్, స్వామి, కపిల్, మహేందర్ పాల్గొన్నారు.


తాంసి


నార్నూర్

మా మేనిఫెస్టోను కాపీ కొట్టారు : కాంగ్రెస్

- ఆరు గ్యారంటీ కార్డులపై ప్రచారం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ రూపొందించిన మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీకొట్టి అవే సంక్షేమ పథకాలను తమ మేనిఫెస్టో పొందుపరిచిందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత ఆరోపించారు. అలాంటి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌ని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. మంగళవారం పట్టణంలోని తాటిగూడ, క్రాంతి నగర్, భాగ్యనగర్ కాలనీలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ అల్లూరి సంజీవరెడ్డితో కలిసి ప్రజలను కలుస్తూ ఆరు గ్యారంటీ కరపత్రాలను వారికి అందజేస్తూ కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, ఇక్కడి బీఆర్ఎస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు అక్కడకి వెళ్లి అమలవుతున్న సంక్షేమ పథకాలను చూడాలని అన్నారు. రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. రైతులు, మహిళలకు, యువతకు ఇలా అన్ని రంగాల్లోని వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుడిపల్లి నగేష్, గండ్రాజు వెంకట్, మునీర్, అశోక్, వసీం భాయ్, ఖాదర్, నాందేవ్, బషీర్, రిజ్వాన్, దత్తు, నసీం, గౌస్, మన్సూర్, సైఫ్ పాల్గొన్నారు.

ఆర్టీసీని లాభాల బాట తీసుకెళ్లెలా కృషి చేయాలి

- రీజనల్ మేనేజర్ సోలేమాన్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆర్టీసీని లాభాల బాటలో తీసుకెళ్లేల కార్మికులు కృషి చేయాలని ఆదిలాబాద్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సోలేమాన్ సూచించారు. డిపో పరిధిలో అధిక ఆదాయం తీసుకురావడంతో పాటు ఉత్తమ కేఎంపీఎల్ తీసుకొచ్చిన డ్రైవర్లను డిపో ఆవరణలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే కార్మికులు ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నారని కొనియాడారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఆర్టీసీని లాభాల బాట పట్టించే దిశగా అహర్నిశలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఆర్టీసీని విలీనం చేసి ఎంత గొప్ప పని చేసిందని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత కష్టపడి పండగ చాలెంజ్ స్వీకరించి ఆదాయం పెంచే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ప్రణీత్ కుమార్, ఆసిఫాబాద్ డిపో మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులు వీరే..

ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో కండక్టర్లు వెంకటి, భీమన్న, గోవింద్, టిమ్స్ డ్రైవర్లు రవీందర్, బీపీ కుమార్, డ్రైవర్లు మోహన్ బాబు, మంచి ఆయిల్ ఆర్డర్ చేసిన డ్రైవర్లలో అయ్యూబ్ ఖాన్, రవీందర్, బద్రుద్దీన్, జీఎం బాబు, ఉత్తమ మెకానిక్ తిరుపతి, ఉత్తమ ఆర్టిజన్ మూర్తి, ఉత్తమ శ్రామిక్‌గా సత్తయ్యలు ఎంపికయ్యారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు దేవోజి అవినాష్



నవతెలంగాణ-ముథోల్

తెలంగాణ యోగాసన స్పోర్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వర్ మహపిరమిడ్‌లోని ధ్యాన కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో బాసరలోని శ్రీ నాగభూషణంలో విద్యను అభ్యసిస్తున్న ముథోల్‌కు చెందిన దేవోజి అవినాష్ ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. మంగళవారం మండల కేంద్రమైన ముథోల్‌లో జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైన అవినాష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీల్లో సైతం ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగ సంజీవనిగా పనిచేస్తుందని వెల్లడించారు. ప్రతి ఒక్కరు యోగాను తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. నిత్యం యోగ ద్వారా దీర్ఘకాలిక వ్యాధుల వారికి ఉపశమనం కల్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఎంపీటీసీ సభ్యుడు దేవోజి భూమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబురావు, సీనియర్ జర్నలిస్ట్ కోలేకర్ పోతాజీ, యోగ మాస్టర్ మల్లేష్, ఉపాధ్యాయులు సంతోష్, జీవన్, శ్రీనివాస్, వార్డు సభ్యులు సాయినాథ్, స్థానికులు విఠల్, శంకర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
ఆదిలాబాద్-నిర్మల్
బుధవారం | అక్టోబర్ 18, 2023 | www.navatelangana.com

రాజులగూడలో వైద్య శిబిరం

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని మాన్యాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాజులగూడ గ్రామంలో మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో రక్త పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. మురికి కాలువలను పరిశీలించి, పారిశుధ్యంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ వైద్యశిబిరంలో సర్పంచ్ రాథోడ్ సావిందర్, ఎంపీటీసీ అబేదా ఖానం, పీహెచ్ఎన్ఓ సుశీల, హెల్త్ సూపర్‌వైజర్లు సతవ్వ, చరణ్‌దాస్, వైద్య సిబ్బంది ఈశ్వర్, శిల, జంగుబాయి, అంగన్‌వాడీ టీచర్ కూతుజా బేగం, ఆశా కార్యకర్తలు ఉన్నారు.



రిమ్స్‌లో రోగులకు పాలు, బ్రెడ్ పంపిణీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

రిమ్స్‌లో రోగుల తాకిడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రిమ్స్‌లో సేవ ఫౌండేషన్ బృందం ఆధ్వర్యంలో రోగులకు, క్షతగాత్రులకు వివిధ రకాలుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా పట్టణంలోని మదీనా మిల్క్ సెంటర్ తరపున పాలు, బ్రెడ్ రోగులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు ఖాజా సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ ఖాన్, కమిటీ సలహాదారులు షేక్ ఇబ్రహీం, షఫీక్ అహ్మద్ అత్తర్, ఫ్రూట్ బండి అధ్యక్షుడు మొయిద్ ఖాన్ పాల్గొన్నారు.



పోలీసుల తనిఖీల్లో పట్టుబడ్డ మద్యం



నవతెలంగాణ-దిలావర్‌పూర్

పోలీసు తనిఖీల్లో భాగంగా మంగళవారం మండలంలోని సిర్గాపూర్ బస్టాండ్ సమీపంలో భారీగా మద్యం పట్టుబడింది. ఎస్సై యాసిత్ అరాఫత్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా నిర్మల్ నుంచి బీరవెల్లి వైపుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ప్రవీణ్ కుమార్‌ను అనుమానంతో తనిఖీ చేశారు. అతని వద్ద ఉన్న సంచిలో రూ.25వేల విలువ గల 25 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుబడిన మద్యాన్ని స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బంది రమేష్, అమృత్, గణేష్‌లను ఎస్సై అభినందించారు.

ఐకేఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-లక్ష్మణచాంద

దేవి నవరాత్రుల సందర్భంగా మంగళవారం మండలంలోని మల్లాపూర్‌లో దుర్గామాత అమ్మవారిని అల్లోల దివ్యారెడ్డి దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఐకేఆర్ ఫౌండేషన్ ట్రస్టు అల్లోల గౌతంరెడ్డి దివ్యారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ కేశం రమేష్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ గోవర్ధన్, దుర్గమాత ఉత్సవ కమిటీ సభ్యులు దినేష్ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కోనేరులో పడి యువకుడి మృతి



నవతెలంగాణ-సారంగాపూర్

ప్రమాదవశాత్తు కోనేరులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అడెల్లిలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..అడెల్లిలోని మహా పోచమ్మ ఆలయం వద్ద గల కోనేరులో పడి యువకుడు మృతి చెందాడు. మృతుడు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకా రత్నాల గ్రామానికి చెందిన ఉరేకర్ లింగారాం(26) యువకుడు మంగళవారం అడెల్లి పోచమ్మ ఆలయానికి వచ్చి స్నానం చేసేందుకు కోనేరులో దిగి ఈత రాక మృతి చెందినట్టు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

నేడు కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించనున్నట్లు, శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీనియర్ నాయకులు మేహారాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని విఠల్‌రెడ్డి గార్డెన్‌లో బుధవారం జరిగే కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బోథ్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి అనిల్ జాదవ్ హాజరు కానున్నారని తెలిపారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ముండే పాండురంగ్, నంద కిషోర్, నరాల శ్రీనివాస్, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు.

గంగనీళ్ల జాతర ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-దిలావర్‌పూర్

ఈ నెల 22న జరుగబోయే అడెల్లి పోచమ్మ గంగనీళ్ల జాతర ఏర్పాట్లను మండలంలోని సాంగ్వి గోదావరి నది పరిసరాలను మంగళవారం డీఎస్పీ గంగారెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై యాసిత్ అరాఫత్‌లు పరిశీలించారు. సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ ఆలయం నుంచి అమ్మవారి ఆభరణాలు సాంగ్వి గ్రామంలోని గోదావరి నదికి శనివారం చేరుకుంటాయి. ఆదివారం శుద్ధిచేసిన ఆభరణాలను పాదయాత్రగా పోచమ్మ ఆలయానికి చేరుకున్నాక అమ్మవారికి అలంకరిస్తారు. ఆభరణాలు పాదయాత్రగా తీసుకెళ్లే గ్రామాల్లో ఘనంగా జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు.

కార్యకర్తలే పార్టీకి బలం

- పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గౌరవం



నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్

నవతెలంగాణ-బోథ్

పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి గౌరవం దక్కుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం పొచ్చర క్రాస్ రోడ్డు నుంచి బోథ్ మండల కేంద్రంలోని భారీ సైకిల్ మోటార్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిచయ గార్డెన్‌లోని ఏర్పాటు చేసిన మండల విస్తృత సమావేశం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని సూచించారు. అలాగే అన్ని వర్గాల సాధికారత కోసమే బీఆర్ఎస్ ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు విస్తృతంగా ప్రజల్లో తీసుకువెళ్లాలని అన్నారు. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి సాధించే విధంగా సీఎం కేసీఆర్ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ గడప గడపకు ప్రచారం చేయాలన్నారు. అనంతరం బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ మాజీ మంత్రి గోడం నగేష్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో సాధికారత సాధించడంతో పాటు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తోందని అన్నారు. ఎంపీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం అనేక సంక్షేమ పథకాలను రూపొందించి, అమలు చేస్తున్న గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రిమని కొనియాడారు. మహిళా సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సంధ్యారాణి ప్రసాద్, మండల కన్వీనర్ నారాయణరెడ్డి, తాంసి జెడ్పీటీసీ రాజు, భీంపూర్ జెడ్పీటీసీ కుమ్ర సుధాకర్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మెన్ రుక్మన్ సింగ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ ప్రశాంత్, స్థానిక సర్పంచ్ సురేందర్‌యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, భీంపూర్ మండల కన్వీనర్ నాగయ్య యాదవ్, మాజీ ఎంపీపీ ముత్యంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ జగన్, పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-బేల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా డీఐఈఓ రవీందర్ కుమార్, సూపరింటెండెంట్ మొహసిన్ పాల్గొన్నారు. ముందుగా బతుకమ్మలకు పూజలు, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అతిథులను కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు మహిళ అధ్యాపకులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలలోనే కాకుండా పట్టణ ప్రాంతాల్లో కూడా ఈ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సంవత్సరం నుంచి విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ శ్రద్ధగా చదువుకుంటూ తమ ప్రతిభను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూరప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి : బతుకమ్మ ఆడుతున్న విద్యార్థుల కళాశాల సిబ్బంది

ఇంద్రవెల్లి : మండలంలోని హీరాపూర్‌లోని పోస్ట్ మెట్రిక్ కళాశాలలో మంగళవారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. వార్డెన్ యశోద విద్యార్థులతో కలిసి రంగు రంగు పువ్వులతో బతుకమ్మలను పేర్చి ఒక చోట చేర్చి వాటి చుట్టూ తిరగుతూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేశారు.

అర్హులకే గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కడెం

మండలంలోని ఎలాగడప గ్రామపంచాయతీలో గృహలక్ష్మి ఇండ్ల లిస్టులో అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని ఎంసీపీఐ(యూ) పార్టీ జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్, కడెం మండల కార్యదర్శి షేక్ అహ్మద్ ఖాన్ ఆరోపించారు. మంగళవారం గృహలక్ష్మి పథకానికి అర్హులైన నిరుపేద లబ్ధిదారులతో కలిసి కడెం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి ఇండ్లను పేదలకు ఇవ్వకుండా ఇండ్లు భూములు ఆస్తిపరులకే మాత్రమే లిస్టు తయారు చేశారని అన్నారు. మూడు నెలల కింద జిల్లా కలెక్టర్‌కు ఇండ్ల స్థలాలు ఉన్న నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని వినతిపత్రం అందజేశామని అన్నారు. నిరుపేదల లిస్టును తహసీల్దార్‌కు కలెక్టర్ పంపడం జరిగిందన్నారు. కానీ కొందరు గ్రామ ప్రజాప్రతినిధులు నాయకులు అర్హులైన నిరుపేదల గృహలక్ష్మి ఇండ్ల లిస్టును పక్కకు పెట్టి వారికి అనుకూలంగా ఉన్నవారికి కేటాయించారని అన్నారు. తక్షణమే తహసీల్దార్, ఎంపీడీఓ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అర్హులు కానీ వారి పేర్లను జాబితా నుంచి తక్షణమే తొలగించాలని, లేనిపక్షంలో పార్టీ ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా నాయకులు భుక్యా సురేందర్ ఎలాగడప గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులు నజియా బేగం, అజిత్, రాజవ్వ, శాంతమ్మ, దొంతుల లక్ష్మి, రాజేశ్వర్ సందుపట్ల, లక్ష్మి సందుపట్ల, మల్లేష్ పాల్గొన్నారు.

ఆరో రోజుకు రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-కుభీర్

మండలంలోని పల్సి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆరో రోజుకు చేరుకున్నాయి మంగళవారం దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరహార దీక్షలు కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పల్సి గ్రామానికి ఎంతో పురాతన కాలం నుంచి చరిత్ర ఉందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మొట్టమొదటి చైర్మెన్‌గా రంగారావు దేశ్‌ముఖ్ జన్మ స్థలమని అన్నారు. అదే విధంగా ఇప్పుడున్న కుభీర్ మండలంలోనే పెద్ద మేజర్ గ్రామపంచాయతీ 5వేల జనాభా దానిలో 2600 ఓటర్లు 9ఎకరాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉందని అన్నారు. మండలం ఏర్పాటు చేస్తే అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు అనువైన ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు తెలిపారు. ఇన్ని రకాల సదుపాయాలు ఉన్న పల్సి కాకుండా మలేగాంను మండలంగా ప్రకటించడం కేవలం రాజకీయ దురుదేశ్యంతోనే చేయడం జరుగుతుందని అన్నారు. పల్సి గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించక పోతే రానున్న అసెంబ్లీ ఎన్నికలు, సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికలను బహిష్కరిస్తామని గ్రామస్తులు తెలిపారు.



రిలే నిరహార దీక్షలో కూర్చున్న దళిత సంఘాల నాయకులు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన పటేల్



నవతెలంగాణ-ముథోల్

ముథోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో నాయకుల చేరికలు వ్యవహారం రోజుకొక మలుపు తిరుగుతుంది. ముథోల్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని కలిశారు. ముథోల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులపై చర్చించినట్టు సమాచారం. సోమవారం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రేను కలిసిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఎన్సీపీ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. తాజాగా రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాడని ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ పెద్దలను కలుస్తున్నట్టు తెలుస్తోంది.

ముక్తాసాల్వే జయంతికి జెడ్పీ చైర్మెన్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలో ఈనెల 29న నిర్వహించే ముక్తాసాల్వే 183వ జయంతి కార్యక్రమానికి గ్రామ యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు జెడ్పీ చైర్మెన్ జనార్దన్ రాథోడ్‌కు ఆహ్వానించారు. మంగళవారం ఉట్నూర్‌లోని జెడ్పీ చైర్మెన్ స్వగృహంలో ఆయన్ను కలిసి కరపత్రాలను విడుదల చేయించారు. జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాటం రమేష్, బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు దరణీ రాజేష్, నాయకులు కందుకూరి రమేష్, దావుల రమేష్, సెడ్మాకి సీతారాం, జాదవ్ లాలు పటేల్, వాగ్మారే బాలాజీ, దిగాంబర్, సంతోష్, ఉమాకాంత్, రాజన్న, ఇరాళే గోపాల్ ఉన్నారు.

ఆదిలాబాద్ నుంచి వరంగల్‌కు ప్రత్యేక బస్సు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దసరా పండుగ సందర్భంగా ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతిరోజు ఆదిలాబాద్ నుంచి హన్మకొండకు రాత్రి 9:00 గంటలకు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌ను నడుపుతున్నట్టు ఆర్టీసీ డిపో మేనేజర్ కే.కల్పన మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాత్రి 9 గంటలకు బయలుదేరి ఉదయం 4:00 గంటలకు చేరుకుంటుందని, తిరిగి ఉదయం 10 :30 కు హన్మకొండ నుంచి బయలుదేరి సాయంత్రం 5:45కు ఆదిలాబాద్ చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఆర్టీసీని ఆదరించాలని కోరారు.

మేలైన విత్తనాలతో అధిక దిగుబడి



నవతెలంగాణ-దిలావర్‌పూర్

మేలైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని జననీ సీడ్స్ మేనేజర్ కుబీర్ సంతోష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కోడె. ముత్యం, కోడె. కిష్టయ్య తోటలో జనని సీడ్స్ వారి ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీడ్స్ మేనేజర్ మాట్లాడుతూ రైతు తన రెండెకరాల తోటలో జననీ సీడ్స్ వారి ఆకాష్ పత్తి విత్తనాలు సాగు చేస్తున్నారని, పత్తి ఎపుగా పెరిగి ఒక్కో చెట్టుకు కాయలు లావుగా ఉండి 60 నుంచి 70 కాయలు కాశాయని అన్నారు. ప్రతి ఎకరానికి 20 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. జననీ బీజీ విత్తనాలు అన్ని రకాల నేలల్లో పంట పండించేందుకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఈ క్షేత్రప్రదర్శనలో శ్రీ సాయి ఏజెన్సీస్ ముస్కు ముత్యంరెడ్డి, శ్రీలక్ష్మీ నారాయణ ఫర్టిలైజర్ కోడె ముత్యం, దిలావర్‌పూర్, గుండంపల్లి, మాడేగాం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రయాణిలకు అవగాహన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆర్టీసీ ప్రయాణికులకు రోడ్డు భద్రత, ప్రయాణికులకు అందిస్తున్న సేవలపై ఆర్టీసీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ ప్రయాణికులతో మాట్లాడుతూ ఆర్టీసీ సేవల గురించి వివరించారు. రోడ్డుపై వాహనాలు నడిపే విధానం, పాటించాల్సిన సూచనలను వివరించారు. ఆర్టీసీ అందిస్తున్న వివిధ రకాల పాసుల గురించి టీ9– టీ60, టీ30, టికెట్లు వలన కలిగే లాభాల గురించి, దివ్యాంగుల బస్సు పాసులు గురించి, అవగాహన కల్పించారు. అలాగే దసరా పండగ సందర్భంగా ఆర్టీసీ నిర్వహించే లక్కీ డ్రా, వివాహ, పెండ్లి శుభాకార్యలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లే వారికి అద్దె బస్సుల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సీఐ విశ్వనాథ్, విలేజ్ బస్ ఆఫీసర్ సి.సతీష్, సెఫ్టీవార్డన్ జీ .విష్ణు ఎస్‌డీఐ ఎస్‌కే యూసుఫ్ ఉన్నారు.

కళాశాలలో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-దహెగాం



బతుకమ్మ పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులను పూలను సేకరించి, కళాశాలలో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ ఆడుతూ అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, చైర్మన్ సీహెచ్ అమరేందర్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.చంద్రశేఖర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-సిర్పూర్(టి)



రాష్ట్రంలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్టా ఎలాంటి అక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. మంగళవారం సిర్పూర్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కాగజ్‌నగర్ నుండి కౌటాలకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్దబండ గ్రామ శివారులో పోలీసులు ఎమ్మెల్యే వాహనం ఆపి తనిఖీలు నిర్వహించారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే సహకరించారు. ఎస్సై దీకొండ రమేష్, పోలీస్ సిబ్బంది మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల్లోని ప్రాంతాల్లో చెక్‌పోస్టు ఏర్పాటు చేసిన ముమ్మరంగా గస్తీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నియమాలను పాటించాలని సూచించారు.

ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బొర్కాడే హేమంత్

ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ టీం అధికారులు ఎన్నికల సమయంలో వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి నోడల్ అధికారులు, వీడియో సర్వేలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీ-విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌కు ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమాచారం అందించి పరిష్కారం దిశగా కృషి చేయాలని తెలిపారు. ఫిర్యాదులపై 90 నిమిషాలలోపు సంబంధిత ప్రాంతానికి చేరుకొని చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులలో భాగంగా పట్టుబడిన నగదును సీజ్ చేసి జిల్లా కోశాధికారి కార్యాలయానికి తరలించి అధికారికి అప్పగించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు నియమించిన బృందాల పనితీరును పర్యవేక్షించడం జరుగుతుందని, అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైనఎన్నికల అధికారులు

ఎస్జీటీల సమస్యల పరిష్కారానికి కృషి




నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎస్జీటీల సమస్యల పరిష్కారానికి నిరంతరం కషి చేస్తామని ఎస్జీటీల సంఘం జిల్లా కమిటి నూతన భాధ్యులు తెలిపారు. జిల్లా కేంద్రంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి, అరికెల వెంకటేశం సూచన మేరకు ఎస్జీటీల జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ టీచర్లు ఎంతగానో ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేకపోయిందన్నారు. ఐక్యంగా పొరాడితేనే ఫలితం వస్తుందన్నారు. దీనికోసం అందరం కలసి పనిచేయాలని అన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా తాళ్లపల్లి శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైరాగడే వినోద్, గౌరవ అధ్యక్షుడు చెర్లోపల్లి నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జూనియర్ కళాశాల తనిఖీ

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం డీఐఈఓ శంకర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలంటే తెలియజేయాలని సూచించారు. అనంతరం కళాశాలలో రికార్డులను పరిశీలించి విద్యార్థులు సాధించి ఫలితాలు, అందిస్తున్న సౌకర్యాల గరించి ఆరా తీశారు. కళాశాలకు మొదటిసారిగా వచ్చిన డీఐఈఓ శంకర్‌ను కళాశాల ప్రిన్సిపల్ సంపత్‌కుమార్, అధ్యాపకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-చింతలమానేపల్లి



మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన పున్నేపురెడ్డి బాబాజీ(50) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బాలాజీ కడుపు నొప్పి భరించలేక ఆదివారం సాయంత్రం ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉండటాన్ని గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కౌటలా ప్రాథమిక అసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాగాజ్‌నగర్ తరలించారు. చికిత్స పొందుతు మృతి చెందాడు. మృతుని కుమారుడు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

దేవి నవరాత్రి ఉత్సవాల్లో అన్నదానాలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బాపునగర్ శారద గణేష్ మండలి వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఏఎస్పీ అచ్యేశ్వరరావు, మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పుల్లూరి రవి, గీత, అశ్విన్, వివేక్, మంగ, విలాస్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్, శ్రీనివాస్, ప్రశాంత్, రజినీ, శిరీష పాల్గొన్నారు.

గుండి బ్రిడ్జి ఆలస్యాన్ని నిరసిస్తూ వార్డ్ సభ్యుడి రాజీనామా



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో గుండి వాగుపై బ్రిడ్జి నిర్మాణ ఆలస్యాన్ని నిరసిస్తూ ఆ గ్రామ మూడో వార్డు మెంబర్ సెండే దత్తు తన పదవీకి రాజీనామ చేయడం చర్చనీయంశం అయింది. మంగళవారం తన రాజీనామా పత్రాన్ని కార్యదర్శికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో ప్రారంభమైన బ్రిడ్జి పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదని అన్నారు. గతంలో గ్రామం నుండి పెద్ద ఎత్తున పాదయాత్ర నిర్వహించామని నాయకులు, అధికారులు హడావిడి చేసి బ్రిడ్జి పనులు ప్రారంభించినట్లు చేశారన్నారు. అవి కొన్ని రోజులు నత్త నడకన సాగి ఎక్కడికక్కడ ఆగిపోయాయని ఆరోపించారు. దీంతో ఈ నెలలో పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామస్తుల కోరిక మేరకు తన పదవీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తుల నిర్ణయానికి కట్టుబడి ఉన్నట్లు వివరించారు.

సి-విజిల్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కడే హేమంత్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



కంట్రోల్‌రూమ్ వీడియో సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ హేమంత్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి

శాసనసభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా సి-విజిల్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని దాని ద్వారా అందిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బొర్కాడే హేమంత్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్‌లను అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే క్షేత్రస్థాయిలో ఉండే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు చేరవేసి తక్షణమే పరిష్కరించే విధంగా అనుసంధానంగా ఉండే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని ఫిర్యాదులను రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంలో కంట్రోల్ రూమ్ నుండి క్షేత్రస్థాయిలో ఉన్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జి గౌతమ్, రాము, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ఏరియర్స్ వెంటనే చెల్లించాలి

- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు

నవతెలంగాణ-రెబ్బెన



సింగరేణి బెల్లంపల్లి ఏరియాలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న దాదాపు 300 మందికి పైగా కాంట్రాక్టు కార్మికులకు పెరిగిన డిఫరెన్స్ వీడీఏ కనీస వేతనాలు రూ.4 లక్షలకు పైగా పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే చెల్లించాలని కాంట్రాక్టు కార్మికుల సంఘం(సీఐటీయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ ఓదెలు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం బెల్లంపల్లి ఏరియాలోని గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఇన్‌చార్జి జీఎం నరేందర్‌కు కాంట్రాక్టు కార్మికులతో కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన జీఎం వెంటనే పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ డబ్బులు ఇప్పించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కనీస వేతనం ఏప్రిల్ 2021 నుండి ఆగస్టు 2022 వరకు చెల్లించాల్సి ఉండగా ఇంతవరకు చెల్లించకుండా కాలయాపన చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులను సింగరేణి యాజమాన్యం ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దసరా పండుగను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఏరియర్స్ వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జీఎం కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్వతి ప్రసాద్, జాడి రాజేష్, ఇప్ప వంశీ పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలను తిప్పి కొట్టాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

ప్రతిపక్షాలు చేసే ఆరోపణలను తిప్పికొట్టాలని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. మంగళవారం మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో బీఎస్పీ నుంచి సుమారు వెయ్యి మంది బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కోనప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు 108 అంబులెన్స్ తరహాలో 365 రోజులు 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేదలకు సేవలు చేశానన్నారు. ప్రజలు తన సేవలను గుర్తించుకొని ఇతర పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు వేసిన, అసత్య ఆరోపణలు చేసిన ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. అంతకుముందు తెలంగాణ వీరభద్రియ కుల సంఘం ఆధ్వర్యంలో 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణ, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, మున్సిపల్ మాజీ చైర్మన్ దస్తగిరి, పట్టణ అధ్యక్షులు వివి ప్రసాద్, ఫైజల్, షబ్బీర్, అయుబ్‌ఖాన్ తేజ్, బహదూర్ సింగ్, శంకర్, రాజేష్ యాదవ్, మిట్టపల్లి శ్రీనివాస్, ప్రశాంత్, లింగయ్య, వీరస్వామి, సుదర్శన్ పాల్గొన్నారు.

కౌటాల : మండలకేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం వీరభద్ర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వీరభద్ర సంఘం అధ్యక్షుడు సత్తన్న, ఉపాధ్యక్షుడు ఆరేళ్ల శంకర్‌ను ఎమ్మెల్యే కోనేరు కోనప్ప శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, కుమురం మాంతయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


కౌటాలలో

భగీరథ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

- సంఘం గౌరవ అధ్యక్షులు అల్లూరి లోకేష్
- కార్మిక శాఖ సంయుక్త కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మిషన్ భగీరథ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని సంఘం గౌరవ అధ్యక్షుడు అల్లూరి లోకేష్ కోరారు. మంగళవారం కార్మిక శాఖ వరంగల్ సంయుక్త కమిషనర్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని, బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు ఎల్ అండ్ టీ కంపెనీ యాజమాన్యం సక్రమంగా వేతనాలు ఇవ్వక జీఓ నెంబర్ 11ను అడ్డుపెట్టుకొని అన్ స్కిల్ వేతనాలు ఇవ్వడం అనేది కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. కార్మికుల 4 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, 8 గంటల పని విధానం అమలు చేయాలని, బోనస్, యూనిఫామ్ సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన కమిషనర్ ఎన్నికల తర్వాత సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం లింగయ్య, సంఘం కెరమెరి మండల అధ్యక్షులు మాచర్ల బుద్దయ్య పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి

నవతెలంగాణ-వాంకిడి

మండలకేంద్రంలోని ఆటోస్టాండ్ వద్ద మంగళవారం ద్విచక్ర వాహనదారులకు సీఐ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని వాహనదారులకు సూచించారు. ఎక్కువ శాతం హెల్మెట్ లేకుండా వాహనదారులు ప్రయాణించడం వల్లనే ప్రమాదాలకు గురవుతున్నారని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే కొంతవరకైన ప్రాణాపాయం తప్పుతుందని తెలిపారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్‌లో మెరిసిన గిరిజన విద్యార్థిని



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వరంగల్‌లో మూడు రోజుల నుండి కొనసాగుతున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాల విద్యార్థినీ మోర్లే సాక్షి జావిలిన్ త్రో విభాగంలో 37.82 మీటర్ల దూరం విసిరి బంగారు పతకం సాధించింది. గిరిజన క్రీడల అధికారి బండ మీనారెడ్డి, కోచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ గతంలో లక్షద్వీప్ రాష్ట్రానికి చెందిన రైస్ బేగం 27.02 మీటర్లు విసిరి జావలిన్ త్రో విభాగంలో రికార్డు సొంతం చేసుకుందని, తాజాగా సాక్షి అంతకంటే ఎక్కువ దూరం విసిరి ఆమె పేరు మీద ఉన్న రికార్డును బద్దలు కొట్టిందన్నారు. జిల్లా కేంద్రంలో గిరిజన క్రీడ పాఠశాల ఏర్పాటు చేసిన తర్వాత అత్యుత్తమ రికార్డు సాక్షి సొంతం చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు జిల్లాకు సొంతమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థినీ పాఠశాల శిక్షకుడు విద్యాసాగర్, డీటీడీఓ రమాదేవి, రాష్ట్ర గిరిజన క్రీడల అధికారిణి జ్యోతి, ఏసీఎంఓ ఉద్ధవ్, జిల్లా క్రీడల సమాఖ్య అధికారి సాంబశివరావు, ఏటీడీఓలు క్షేత్రయ్య, ఖమర్ హుస్సేన్, పురుషోత్తం, జీసీడీఓ శకుంతల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, పేట అధ్యక, ప్రధాన కార్యదర్శు నరేందర్, కృష్ణమూర్తి, పీడీ మధుసూదన్ అభినందించారు.

సీఐఎస్ఎఫ్‌కు ఎంపికైన యువకులకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌లుగా ఎంపికైన యువకులను సత్కరించారు. పిడుగు మణికృష్ణ, ఉమేర్ బీన్ రైస్, సయ్యద్ సుల్తాన్ అలీ ఎంపిక కాగా మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ కష్టపడే యువకులకు లయన్స్ క్లబ్ అండగా ఉంటుందన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. అప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లా కేంద్రాల నుండి ముగ్గురు యువకులు సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. యువకులు వీరిని ఆదర్శంగా ప్రభుత్వ ఉద్యోగాలు, పోలీసు, ఆర్మీ ఉద్యోగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు ఉబేద్ బీన్ యహీయా (తారీక్), కార్యదర్శి పుల్లూరు శంకర్, జెడ్‌సీ కోట వెంకన్న, జిల్లా చైర్మెన్ నాంపల్లి శంకర్, డైరెక్టర్ వీవీ వినాయక రావు, సభ్యులు రావుల సవిత పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కళాకారుడు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తెలంగాణ ఉద్యమ నాయకుడు కళాకారుడు ఇర్ఫాన్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి సమక్షంలో జిల్లా కేంద్రంలోని ఆమె నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో పాటలు పాడి జిల్లా కేంద్రంలో ఉద్యమానికి ఊతమిచ్చాడని కొనియాడారు. రానున్న రోజుల్లో ఇర్ఫాన్ సేవలు ఎంతో ఉపయోగపడతాయని ఆకాంక్షించారు. పార్టీలో చేరడం సంతోషంగా ఉందని, కోవలక్ష్మి గెలుపు కోసం కృషి చేస్తామని ఇర్ఫాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాకీర్, ప్రేమ్ పాల్గొన్నారు.

జిల్లా పశువైద్యాధికారికి ఘన సన్మానం

నవతెలంగాణ-జన్నారం



మంచిర్యాల జిల్లా పశువైద్యాధికారి డా.రమేష్‌ను మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం మంచిర్యాల జిల్లా గొర్రెల, మేకల పెంపకదారుల సహకార సంఘం డైరెక్టర్ మహేష్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. మండలంలో 2వ విడతలో 534 గొర్రెల యూనిట్లను యాదవులకు పంపిణీ చేసిన సందర్భంగా వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్ డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ డైరెక్టర్ పిండి నరేష్ యాదవ్ సొసైటీ అధ్యక్షులు యాదవ సంఘం గొట్ల గోపాల్ యాదవ్, వంగ శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, తిరుపతి యాదవ్, రామన్న యాదవ్, మల్లేష్ యాదవ్, రాజన్న యాదవ్, కిరణ్ యాదవ్, గంగమల్లు యాదవ్, రాజు యాదవ్ పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలకు ఎల్ఈడీ లైట్ అందజేత

నవతెలంగాణ-జన్నారం



మండలంలోని పొన్కల్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ కాలనీలోని మహిళలు బతుకమ్మ ఆడుకోవడానికి, అవార్డు సభ్యుడు జాజాల లతా శ్రీకాంత్ రెడ్డి రూ.8000 విలువచేసే ఎల్ఈడీ లైట్లు అందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఆ వార్డు మహిళలకు సౌండ్ సిస్టంను అందించడం జరిగిందన్నారు. బతుకమ్మ ఆడుకోవడానికి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ ప్రదేశాల్లో అన్ని రకాల సదుపాయాలు సమకూర్చామన్నారు. ఈ కార్యక్రమంలో అవార్డు మహిళలు నాయకులు పాల్గొన్నారు.

చెన్నూరు నియోజకవర్గ టికెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలి



నవతెలంగాణ-మందమర్రి

చెన్నూరు నియోజవర్గ టికెట్ కాంగ్రెస్‌కే కేటాయించాలని అంబేద్కర్ విగ్రహం ఎదుట కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. చెన్నూరు అసెంబ్లీ టికెట్‌ని పొత్తులో భాగంగా సీపీఐకి కాకుండా కాంగ్రెస్‌కే కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రామచందర్ మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ బలంగా ఉందని గత ఎన్నికల్లోనే కాంగ్రెస్ నియోజవర్గంలో గెలిచే సమయంలో అప్పటి అభ్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థితో కుమ్మక్కవడంతో ఓడిపోయామని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అయితేనే గెలుపు ఖాయం అవుతుందని, కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థికే టికెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, జైపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి ఫయాజ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్, భీమారం మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు ఎండి జమీల్ లాడెన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయుం, శ్రీకాంత్, రంజిత్, సునీల్, అంజి, పట్టణ ఉపాధ్యక్షులు ఎండి సుకూర్ మాంతు రవి, రమేష్, బిరేష్ బుర్ర ఆంజనేయులు, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఆశన్న పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల కరపత్రాల పంపిణీ



నవతెలంగాణ-దండేపల్లి

ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల ఇంటింటికి ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా కరపత్రాలను మంగళవారం ఆ పార్టీ నాయకులు మండలంలోని వెలుగనూర్, పెద్దపేట గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అన్నారు. కానీ అధికార పార్టీ నాయకులు ఇచ్చిన హామీలు నెరవేర్చని చరిత్ర వాళ్ళ సొంతం అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎస్పీ చెన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి నందిపాటి రాజు

రామకృష్ణాపూర్ : ధర్మసమాజ్ పార్టీ చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన నందిపాటి రాజును ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా నందిపాటి రాజు మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే కేవలం ధర్మసమాజ్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తమ పార్టీ గుర్తు టార్చ్ లైట్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి నియోజవర్గ ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-రామకృష్ణాపూర్

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల వేతనాలు పెంచకుండా, కార్పొరేట్ల ఊడిగం చేస్తున్న పాలకులకు రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంట్రాక్టు కార్మిక సంఘం(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక సివిక్, సీహెచ్‌పీ గనిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుకు పోరుబాటలో భాగంగా కాంట్రాక్టు కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 73 షెడ్యూల్ పరిశ్రమలలో కోటి 20 లక్షల మంది సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాల జీవోలను విడుదల చేసి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచడం జరుగుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న బంగారు తెలంగాణలో మాత్రం రెండుసార్లు అధికారంలోకి వచ్చిన కార్మికుల శ్రమను గుర్తించకుండా కార్పొరేట్ల ఊడిగంలోనే పాలకులు ఉన్నారని మండిపడ్డారు. వేతనాల జీఓలు రావాల్సి ఉన్న కనీసం ఒక్క జీఓ కూడా విడుదల చేయకుండా కార్మికుల పట్ల కర్కశంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు.



నిరసన తెలుసుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులు

హైకోర్టు సైతం కనీస వేతనాల జీఓలను వెంటనే గెజిట్ చేయాలని ఆదేశాలు జారీ చేసిన ఇప్పటివరకు స్పందించకపోవడం దుర్మార్గమైన చర్యఅని విమర్శించారు. కార్మికుల వేతనాలు పెంచకుండా రేపు రాబోయే ఎన్నికల్లో కార్మికుల ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. వెంటనే హైకోర్టు తీర్పు ప్రకారం ఐదు జీవోలను గెజిట్ చేసి కార్మికుల వేతనాలను పెంచాలని, లేకుంటే ఈ పాలకులకు కార్మికులు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అలాగే సింగరేణి యాజమాన్యం అగ్రిమెంట్ చేసిన అంశాలను సంవత్సరకాలం అవుతున్న పూర్తి స్థాయిలో అమలు చేయకుండా మొండిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వెంటనే అగ్రిమెంట్ లోని మిగతా అంశాలను అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో ఈ కాంట్రాక్టు కార్మికులు మరో పోరాటానికి సైతం సిద్ధమవుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు గందం రవి, పెద్దలచ్చన్న, సంపత్, కుమార్, అరుణ్, నరేష్, లక్ష్మి, విజయ, శారద, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారకులైన వారిని సస్పెండ్ చేయాలి

- అర్సీఓకు వినతిపత్రం అందజేసిన ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు



నవతెలంగాణ-హాజీపూర్

చెన్నూర్ ఎస్సీ వెల్ఫేర్ కళాశాలలో పనిచేసే జూనియర్ లెక్చరర్ తిరుమలేశ్వరి అనహత్యకు కారకులైన ప్రిన్సిపల్, తోటి సిబ్బందిని సస్పెండ్ చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్‌సీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు బచ్చలి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్, కాలేజీలో జూనియర్ లెక్చరర్‌గా, మెస్ టేకర్‌గా విధులు నిర్వహిస్తున్న చట్ల తిరుమలేశ్వరి అనే ఉపాధ్యాయురాలు తోటి సిబ్బంది వేధింపులతో ఆత్మహత్య చేసుకుందన్నారు. అదే స్కూల్, కాలేజీలో ప్రిన్సిపాల్ రాజమణి, ఏసీటీ స్రవంతి, పీఈటీ రేష్మ, శిరీష, పుష్పలత అనే ఉపాధ్యాయురాళ్ల వేధింపులు తట్టుకోలేక తిరుమలేశ్వరి సోమవారం పెద్ద చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందన్నారు. ప్రిన్సిపాల్, తోటి ఉపాధ్యాయురాళ్ల సక్రమంగా విధులు నిర్వహించకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వేధిస్తూ ఇబ్బందులకు గురి చేయడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. విచారణ చేపట్టి కారకులైనవారిని సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం, రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు జుమ్మిడి గోపాల్, రేగుంట క్రాంతి కుమార్, సల్మాన్, చేరలా వంశీ పాల్గొన్నారు.

కుటుంబానికి న్యాయం చేయాలి

చెన్నూర్ : గురుకుల జూనియర్ కళాశాల లెక్చరర్ తిరుమలేశ్వరి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోవడం అమానుషమని ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు తుంగ పిండి రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తిరుమలేశ్వరి ఆత్మహత్యకు గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ , తోటి అసిస్టెంట్ కేర్ టేకర్స్ స్రవంతి, పీఈటీలు శిరీష రేష్మ పుష్పలత వీరందరూ కలిసి ఆమెను మానసికంగా వేధించడం వలన మనస్థాపానికి గురై దగ్గరలో ఉన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు. ఆమె ఆత్మహత్యకు కారణమైన వారిని ఉద్యోగం నుంచి తొలగించి వారికి తగిన శిక్ష పడేటట్లు చేయాలని, అంతేకాకుండా తిరుమలేశ్వరి కుటుంబానికి రూ.50 లక్షలా ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె కూతురు చదువుకూ అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సైదల శ్రీనివాస్, తగరం వినయ్ చెన్నూరు మండల అధ్యక్షుడు, పులిపాక శ్రీనివాస్ సీనియర్ నాయకులు అంబాల నవీన్, ధరంపూరి శ్రీనివాస్, సునర్కర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి



నవతెలంగాణ-నస్పూర్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో నవంబర్ 30వ తేదీన జరుగనున్న పోలింగ్ రోజున జిల్లాలోని అర్హత గల ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో స్వీప్ ఆక్టివిటీస్‌లో భాగంగా కళాజాత బృందంతో ఓటరు అవగాహన కార్యక్రమ వాహనాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుఅని ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవచ్చని అన్నారు. కళాజాత బృందంతో జిల్లాలో పర్యటనలు చేస్తూ ప్రజలను చైతన్య పరిచి 100 శాతం పోలింగ్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు 18 సం౹౹లు వయస్సు నిండిన వారు ఓటు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని, వయస్సు అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కళాజాత బృందం సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలి

- డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్



నవతెలంగాణ-కాసిపేట

రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని మంచిర్యాల డీసీపీ. సుధీర్ రాంనాథ్ కేకన్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మారుమూల గ్రామాలైన మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లోని పోలీస్‌స్టేషన్లు సోనాపూర్, వెంకటాపూర్, సాలేగూడ గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి ఎన్నికలు సజావుగా సాగేందుకు పలు సూచనలు చేశారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారికి సహకరించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం. కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ సీ సదయ్య, దేవాపూర్ ఎసై ఆంజనేయులు పాల్గొన్నారు.

తాండూర్ : ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. మంగళవారం కన్నెపల్లి మండలంలోని నాయకునిపేటలోని పోలింగ్ స్టేషన్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునే విధంగా వాతవరణం కల్పించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు పోలీసు శాఖ అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయన వెంట ఏసీపీ సదయ్య, ఎస్సై నరేష్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-భీమారం

బీఆర్ఎస్ హయంలో మరింత అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు ఆకర్షితులై బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని బీఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ అభ్యర్థి బాల్కసుమన్ అన్నారు. మంగళవారం చెన్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భీమారం మండలానికి చెందిన పలువురు బీజేపీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే సాధ్యం అవుతుందన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో బీజేపీ మండల ముఖ్య నాయకులు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి బెల్లకొండ భరత్ రెడ్డి, బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కంకణాల సుధాకర్‌రెడ్డి, బీజేపీ మండల బీసీ మోర్చా అధ్యక్షుడు ఆవిడపు సురేష్, బీజేపీ మండల ఎస్సీ మోర్చా సెగ్యం మల్లేష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కలగూర రాజ్ కుమార్, రాష్ట్ర నాయకులు చెరుకు సరోత్తమరెడ్డి, భీమారం గ్రామ కమిటి అధ్యక్షుడు వేముల ప్రణీత్ గౌడ్ పాల్గొన్నారు.

మాదారం జీపీలో కేంద్ర బృందం పర్యటన

నవతెలంగాణ-తాండూర్



మండలంలోని మాదారం గ్రామపంచాయతీ పరిధిలో గల మాదారం, మాదారం త్రీ ఇంక్లైన్ గ్రామాలలో మంగళవారం కేంద్ర సచివాలయ అధికారుల బందం పర్యటించింది. కాత్రి అభిషేక్, సంగ్వాన్ అమన్ దీప్, కౌశిక్ హిమాన్షు, అమిత్ కుమార్, అక్షత్ గౌతం బృందం సభ్యులు పర్యటించారు. ఈ సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలను కలిసి మహిళలు తీసుకున్న రుణాలు, ఉపాధి, నెలసరి ఆదాయం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి ఐసీడీఎస్ ద్వారా అమలవుతున్న పథకాలు, ఆశా కార్యకర్తల పని తీరుపై ఆరా తీశారు. బృందం సభ్యులతో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఐకేపీ ఏపీఓ పోమానాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మమత, గ్రామ కార్యదర్శి సౌందర్య వివిధ శాఖల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నియమాలపై అవగాహన ఉండాలి

- మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్



నవతెలంగాణ-నస్పూర్

శాసనసభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అమలవుతున్న ఎన్నికల నియమాలపై అధికారులు పూర్తి అవగాహన ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో 003 బెల్లంపల్లి నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్‌లు బి. రాహుల్, సబావత్ మోతిలాల్, 004-మంచిర్యాల నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల రాజస్వ మండల అధికారి బి. రాములు, 002-చెన్నూర్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి సిడాం దత్తుతో కలిసి మాస్టర్ల ట్రైనర్లకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సెక్టార్ అధికారులకు వారి విధులు, ఎన్నికల నియమావళిపై మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణ అందించాలని తెలిపారు. శిక్షణ ఏకాగ్రతతో సక్రమంగా నేర్చుకున్నప్పుడు మాత్రమే అమలు చేయడం సులభతరం అవుతుందని, ఎన్నికలు ప్రశాంతంగా సాగుతాయని అన్నారు. ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారులు సక్రమంగా నిర్వహించడంలో శిక్షణ ఎంతో ప్రభావం చూపుతుందని, మాస్టర్ ట్రైనర్లు ఆ దిశగా కార్యచరణ ప్రకారంగా శిక్షణ అందించాలని తెలిపారు. సెక్టార్ అధికారుల పరిధిలో పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేసే సౌకర్యాలపై పర్యవేక్షణ ఉంటుందని, పోలింగ్, కౌంటింగ్ రోజులలో నిర్వహించవలసిన విధులు వివరించాలని సూచించారు. చిన్న పొరపాటు కూడా లేకుండా విధులు నిర్వర్తించేలా శిక్షణ అందించాలని తెలిపారు. ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల, 10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15న అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధశాఖ సహాయ సంచాలకులు డా.రమేష్ పాల్గొన్నారు.

పార్టీలు ఎన్నికల నియమావళి పాటించాలి : కలెక్టర్

ఆసిఫాబాద్ : ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నియమావళి అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాట్లతో చర్యలు తీసుకోవాలన్నారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో మొత్తం 4 లక్షల 47 వేల 634 మంది, 414 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం 597 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ, అకౌంటింగ్ బృందాలను నియమించి నియోజకవర్గాల వారీగా విభజించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చినందున రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని పాటించాలని, ఉల్లంఘనకు పాల్పడవద్దన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఓటరు జాబితాలను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు అందించడం జరుగుతుందని, ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలన్నారు. సి-విజిల్ ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి 100 నిమిషాల్లోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, రోడ్ షోలు తదితర ప్రచారాల కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలన్నారు. రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు నియమావళి పాటించాలని అన్నారు. ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా రెవెన్యూ అధికారి సురేష్, ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

